# వానిని సాతానునకు అప్పగింపవలెను

## (Hand This Man Over to Satan)

### ఉపోద్ఘాతము

క్రింది చార్టు, మూడవ భాగము రెండవ పాఠములోని "క్రీస్తునందు" రాజ్యము చార్టునకు నాణెమునకు రెండవ ప్రక్క. గత చార్టులో పేర్కొన్న వేదాంతాలు 1 కొరింథీ పత్రిక మొదటి అధ్యాయాలలో గుర్తింపబడినవి. పౌలు ఒకటిన్నర సంవత్సరాలు వీటితోపాటు మరికొన్ని సిద్ధాంతాలను సంఘానికి బోధించాడు. వారు వారి "అతిశయ పడు" సమస్యను అర్థం చేసుకొనునట్లు సహాయం చేయు పనిని ప్రారంభించగా, వారికేమి తెలుసో లేక ఏమి తెలుసుకొనవలసి యున్నదో అను దానిని ఉపయో గించాడు. ఈ పాఠములో మనం అధ్యయనం చేయబోవు వాక్యభాగం 1 కొరింథీ 5:1-13. లైంగిక దుర్నీతి యొక్క పాపము, సంఘ క్రమశిక్షణ మరియు సాతాను అను వాటికి మనం పరిచయం చేయబడ్డాము. లైంగిక దుర్నీతిని గూర్చి పౌలు గత పత్రికను పంపించాడు (1 కొరింథీ 5:9). పరిపక్వత చెందిన ప్రజలందరు సహజ లైంగిక కోర్కెలను తృప్తిపరచు కొనుట కొరకు దేవుని ప్రణాళికను గూర్చి ఆరు, ఏడు అధ్యాయాలలో మరెక్కువ దైవ సమాచారమును, పరిష్కారములను అతడిస్తూ ఉన్నాడు. సాతానుడు అనేక మార్గాలను చూపిస్తాడు కాని దేవుడు ఒక్క మార్గాన్నే చూపిస్తాడు. నాలుగవ భాగములో మనందరిలో ఆయన సృష్టించిన లైంగిక అవసరతల కొరకు మనం దేవుని ప్రణాళిక కొరకు వెనుకకు వెళ్ళాలి. ఈ పాఠములో మనం సంఘ క్రమశిక్షణను అధ్యయనం చేద్దాము. 1 కొరింథీ పత్రికలో ఐదవ అధ్యాయము యొక్క ప్రధాన పని ఇది.

ఐదవ అధ్యాయములో లైంగిక అవినీతిని అభ్యసిస్తున్న ఒక సభ్యుని గూర్చి మనకు తెలియజేయబడినది. అట్టి వారి సభ్యత్వమును గూర్చి సంఘము అతిశయ పడుతుంది. "అట్టివానిని సాతానుకు అప్పగింపవలెను" (1 కొరింథీ 5:5)అను ఆజ్ఞతో పౌలు ఈ పరిస్థితిని ఎదుర్కొన్నాడు. ఇది తక్షణం ప్రతిస్పందించవలసిన తీవ్రమైన సమస్య. మొదటి నాలుగు అధ్యాయాలలో మనకు పరిచయం చేయబడిన పాపాలకంటె ఇది భిన్నమైనది. వారి అతిశయ సయస్య అజ్ఞానము, ఆత్మీయ బలహీనత యొక్క పాపాముగా అతడు వ్యవహరించాడు. ఐదవ అధ్యాయములో ఆజ్ఞాపించిన పరిష్కారం కాకుండ భిన్నమైన పరిష్కారం అతడిచ్చాడు. ఈ విషయంలో తక్షణ క్రమశిక్షన అవసరమైయుంది. మనం నేర్చుకొనిన దైవిక సూత్రము ప్రకారము, దేవుని ప్రజలయొక్క, ప్రతి సంఘములోని దేవుని ప్రజలు తమ్మును తాము క్రమపరచు కొనవలసిన బాధ్యత కలిగియున్నారు. వేరు వేరు సమస్యలకు వేరు వేరు క్రమశిక్షణ అవసరమైయుంది.

పౌలు పత్రికలనుండి మనం వివిధ రకాల పాపాలను గూర్చి అర్థం చేసుకొన వచ్చును. "కొలొస్సయిలో ఉన్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులకు" (కొలొస్స 1:1). మనం వాటిని కొనసాగిస్తూ ఉండగా ఎప్పటికి జయింప బడని పాపాముల జాబితా కొలొస్స 3:5లో మనకు తెలియజేయబడినది. ఆ జాబితాలో లైంగిక దుర్నీతి చేర్చబడిఉంది. మన శీలము, వ్యక్తిత్వమునకు సంబంధించిన పాపముల జాబితా కొలొస్స 3:8 నుండి మనకు తెలియజేయబడినది. మనం మన అవినీతి ప్రవర్తన కారణముగా వాటిని పట్టించుకొనక పోవచ్చును. ఈ రకమునకు చెందిన పాపమును గురించే పౌలు మొదటి నాలుగు అధ్యాయాలలో అజ్ఞానము మరియు బలహీనతలను గూర్చిన పాపములు అని వివరించాడు. యేసు కోపము నరహత్యకు నడిపించ వచ్చని చెప్పారు. మనం కోపాన్ని ఆపడం మాత్రమే కాదుగాని, ఓర్పును కొనసాగించాలి. మనం మన రక్షణలో ఎదిగాము (1 పేతురు. 2:2). లైంగిక దుర్నీతి మన అభ్యాసముగా కొనసాగిస్తూ దానిలో మనం ఎదుగకూడదు.

పాపమంతా ఆజ్ఞాతిక్రమమే (1 యోహాను 3:4). అంటె, క్రైస్తవులందరు "దేవుని మహిమను పొందలేక పోతున్నారు" (రోమా 3:23). యేసు మనకు దేవుని బయలుపరిచాడు, అలా చేయటం ద్వారా అయన మన జీవితాలకు వెలుగయ్యాడు. ఈ వెలిగింపబడుట క్రొత్తనిబంధనలోని జీవ నియమముతో సమానార్థకముగా ఉంటుంది (హెబ్రీ 1:3; యోహాను 1:3-5; రోమా 8:1, 2; గలతీ. 6:2). క్రైస్తవులు, మన హృదయములు, మనస్సులలో దేవుని యొక్క ఆత్మసంబంధమైన జీవ నియమములను వ్రాయనిచ్చినప్పుడు మనకిది తెలుసు గనుక మనమెప్పుడూ యేసుక్రీస్తు యొక్క శీలము, వ్యక్తిత్వములోనికి మార్పుచెందుతూ ఉంటాము (రోమా 8:29; కొలొస్స. 1:27). దీనికి ఆత్మీయ ఎదుగుదల మరియు నిరంతర పరిపక్వత అవసరమైయున్నది.

ఇప్పుడు "లోక రాజ్యము" చార్టు యొక్క ఉద్దేశమును గూర్చి మరియు ప్రజలు నివసిస్తున్న పరిసరాలను గూర్చి సుదీర్ఘ చర్చ: దీనికి అనుకూల పక్షమైన "క్రీస్తునందు" రాజ్యము అను చార్టు రెండవ పాఠములో వివరించబడినది. ఆ చార్టులో తెలుపబడిన అనేక సిద్ధాంతములు మొదటి నాలుగు అధ్యాయాలలో వెలుగులోనికి తేబడినవి. ఆ సిద్ధాంతములను గూర్చి సంఘసభ్యులకు తెలుసు, వారికి తెలిసినవి మనకు ఇంతకుముందే తెలియకపోతే మనం వాటిని గూర్చి తెలుసుకొంటాము. వారి మరియు మన సమస్య కొరకు తన పరిష్కారములో పౌలు గొప్ప వేదాంతాలను తెలియజేసాడు. "లోక రాజ్యము"లో సాతాను యొక్క విశాల రాజ్యమును గూర్చి సంఘమునకు తెలుసనేది నిశ్చయం. "లోక రాజ్యము"నకు మరియు సమస్తము క్రొత్తదైన "క్రీస్తు నందు రాజ్యము"నకు మధ్య ఉన్న స్పష్టమైన విభజన రేఖను గూర్చి వారికి బోధింప బడినది. తన అలంకారిక ప్రశ్నల ద్వారా అతడేమనుకొన్నాడో వారికి తెలుసు: "వెలుపలి వారికి తీర్పు

తీర్చుట నాకేలా? ... మీరు లోపలి వారికి తీర్పు తీర్చు వారు" (1 కొరింథీ. 5:12, 13). దేవుడు మానవులను రెండుభాగాలుగా ఎలా సృజించాడో సాతాను అర్థం చేసుకొన్న సంగతి వారికి తెలుసు. ఆదాము పాపము చేసినందున వారు వారి "పాప స్వభావము"ను గూర్చి ఎరిగినవారైయున్నారు (1 కొరింథీ. 5:5). వారికి తెలిసినది మనకు తెలియకపోతే, "సాతాను కప్పగించుట" అనగా నేమో, దాని లోతైన భావాన్ని మనం అర్థం చేసుకొనలేము.




రేపటి "నీవు" ను మలచుకోవడమనేది నేటి నీ మానసిక వాతావరణాన్ని బట్టి గొప్పగా ప్రభావితం చేయబడుతుంది. సంతోషం నీ గురి, కాని సంతోషం అనేది ఒక సంతోషకరమైన వ్యక్తిత్వంపై ఆధారపడి యుంటుంది."

లోక రాజ్యంలో ఉన్న మానసిక వాతావరణం అనారోగ్యకరమైనది ఎందుకంటే:
- సాతాను లోకాన్ని పరిపాలిస్తున్నాడు 2
- మరణములో పాపం ఏలును 3
- దేవుని ఉగ్రత నిలిచియుంటుంది. 4

1) 1 కొరింథీ. 5:10-13. 2) 1 కొరింథీ. 5:5. 3) 1 కొరింథీ. 15:56.
4) 1 కొరింథీ. 16:22. 5) 1 కొరింథీ. 6:12, 18. 6) 1 కొరింథీ. 6:13.
7) 2 కొరింథీ. 5:10. 8) 1 కొరింథీ. 1:21.

## చార్టు

ఈ పాఠంలో వున్న పై చార్టును చూసే విద్యార్థుల కోసం క్రింద ఒక వ్యక్తిగత వివరణ ఇవ్వబడింది. మన "ప్రపంచ దృక్పథం" యొక్క మానసిక స్థితి మన "స్వభావ" అభివృద్ధికి ఎలా మార్పు కలుగజేస్తుందనే దానిని గూర్చిన లోతైన వివరణను ఉదహరించటానికి చేసే ప్రయత్నమే ఈ చార్టు. నీవు మరియు నేటి నీ వాతావరణం, నిన్ను రేపటి "నీవు"గా ఉండునట్లు చేస్తాయి. నీ సహజమైన అవసరతలు మరియు బలహీనతలతోను బలాలతోను ఉన్న నీ వ్యక్తిత్వం నిన్ను నీ అవసరతల సంతృప్తి కోసం మానసిక మరియు భౌతిక వాతావరణంలోనికి నెట్టివేస్తాయి. నీ విజయాలు మరియు నీ అపజయాలు నీవు భవిష్యత్తులో ఎలాంటి వ్యక్తివై యుంటావో అలాంటి వ్యక్తిగా నిన్ను మలుస్తాయి. నీవు జన్మించిన నాట నుండి ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంది, కొంత మందైతే అంతకన్న ముందునుండె జరుగుతుందని ఆలోచిస్తారు. నేను వ్రాసిన "దేవుని రాజ్యం" అనే పుస్తకములో 1వ భాగంలో, "మానవాళిని గూర్చిన సత్యం" అనే రెండవ పాఠాన్ని చూడండి. అలాగే నా మరో పుస్తకం "కొండ మీద ప్రసంగము"లో 1వ భాగంలో, ఒకటవ పాఠాన్ని మరియు 5వ భాగంలో, మూడు మరియు నాలుగు పాఠాల్ని చూడండి. ఈ పుస్తకాలు వెబ్సైట్లో కూడా లభ్యమవు తున్నాయి: http://www.kingdomofchrist.info

ఒకవేళ మన గత వాతావరణములు స్నేహపూర్వకంగా ఉన్నట్లయితే మనం ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని మరియు బలమైన గుణాన్ని కలిగియుంటాం. మనం సంతోషంగా ఉంటాము. ఇది మన జీవితాన్ని గూర్చి అతి సులభంగా చెప్పిన విశ్లేషణ వలె విన్పించవచ్చు, కాని మనం దీనిని గూర్చి కొద్ది నిమిషాలు తీవ్రంగా ఆలోచిస్తే, మనం ఏమైయున్నాం అనే దానిని గూర్చిన మరియు మన వాతావరణ ప్రభావాన్ని గూర్చిన ఈ ఊహలో మనం కొంత యోగ్యతను చూస్తాం. మన "స్వభావాన్ని" మన వాతావరణంలో ఒక భాగంగా మనం ఎల్లప్పుడూ కలిగియుండుట వలన, మన వ్యక్తిత్వంలో మనం చేయగల యోగ్యమైన మార్పు మన వాతావరణాన్ని మెరుగు పరుస్తుంది; ప్రతిఫలంగా, మన స్వఅభివృద్ధి మనం ఒక ఎడతెగని వృద్ధిని నిర్వహించునట్లు సహాయం చేస్తుంది.

మార్పు కోసం మనం ఒక కారణాన్ని కనుగొన్నట్లయితే, మనం మన అభివృద్ధి కార్యక్రమాన్ని ఎలా ప్రారంభిస్తాం? ఒకవేళ మన వ్యక్తిత్వం మరియు సహజ కోరికలు గనుక నిశ్చల స్థితిలో ఉన్నట్లు కనబడితే, మన వాతావరణంలో ఒక మార్పును చేయడానికి మనం ప్రయత్నం చేయాలని కోరుకోవచ్చు. మనం ఖచ్చితంగా ఒక మార్పును చేయాలి, లేకపోతే సంగతులు అలాగే

ఉంటాయి. పౌలు ఎఫెసీయులకు వ్రాసిన తన పత్రికలో **లోక రాజ్య వాతావరణాన్ని** స్పష్టంగా వివరించి చెప్పిన సందర్భం ఈ క్రింద ఉన్న వాక్యభాగంలో ఉంది:

> *మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారైయుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి.*
>
> *ఎఫెసీ. 2:1-3.*

లోక రాజ్యంలోని పరిపక్వత చెందిన ప్రజలు దురాశ, పాపము మరియు మరణము అనే వాటితో ఉన్న ఘోరమైన వాతావరణములోనుండి ఏ సమయమందైనా వారు మార్పును కోరినప్పుడు బదిలీ అవ్వగలరు. వారు క్రొత్తజన్మ ద్వారా క్రీస్తులోనికి రాగలరు మరియు వెంటనే ఒక క్రొత్త ఆరోగ్యకర మానసిక వాతావరణాన్ని ఆనందించ గలరు. మానవాళిని సృజించటంలోగల ఆయన గురిని సంపూర్తి చేయటమే ఈ కృప కొరకైన దేవుని ఉద్దేశమైయున్నది. మనమందరము ఆయనకు బిడ్డలుగా ఉండాలని ఆయన కోరుతున్నాడు. ఇందుకే మనం సృష్టించబడ్డాం. మరియు ఇందుకొరకే ఆయన యేసుక్రీస్తును పంపించాడు.

నీవు మరియు నీ వాతావరణమే రేపటి "నీవు"గా ఉంటావని గుర్తుంచుకోండి. నీవు గనుక క్రీస్తునందు లేకపోతే దురాశ, పాపం మరియు ఆత్మీయ మరణం గల లోక వాతావరణంలో నీ భవిష్యత్తుతో సాహసం చేయాలనుకుంటున్నావేమో నిన్ను నీవు ప్రశ్నించుకోవచ్చు. లోక రాజ్యం అనేది శ్రేష్టమైన దాని కోసం ఏ మార్పును చేయదు గనుక, నీవే మార్పును చేయాలి. అపొస్తలుడైన పౌలు రోమా క్రైస్తవులకు వ్రాసిన తన పత్రికలో లోక రాజ్యం మరియు "క్రీస్తునందు"న్న రాజ్యం అనే వాటిని గూర్చిన భేదము చూపుటను దయచేసి ఆలోచించండి. "అయినను పాపము మరణమును ఆధారము చేసికొని యేలాగు ఏలెనో, ఆలాగే నిత్యజీవము కలుగుటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను" (రోమా 5:21). మనకొక అవకాశమున్నది!

క్రింది పాఠము సంఘ క్రమశిక్షణ యొక్క సూత్రాలను గూర్చినదై యున్నది. మన పాఠ్యభాగం 1 కొరింథీ 5వ అధ్యాయము. పైన ఇవ్వబడిన చార్టును దృష్టిలో ఉంచుకొని దయచేసి ఆ అధ్యాయాన్ని జాగ్రత్తగా చదవండి. "అట్టివానిని సాతానుకు అప్పగించుము" అనగా అర్థమేమో మనం గ్రహించునట్లు సహాయం చేయుటకు అది సిద్ధపరచబడినది.

## పాఠం

కొరింథీ సంఘసభ్యులు "క్రీస్తునందు" అనే మానసిక వాతావరణాన్ని గూర్చిన తమ ఆత్మీయ దృష్టిని పోగొట్టుకున్నారనేది స్పష్టం. యేసు తన యాజయకత్వంలో తన స్వంత పాప పరిహార్థబలిగా మారటానికి ఆయన సిలువవేయబడినప్పుడు చీల్చబడిన తెర వెనుక ఉన్న కరుణా పీఠంపై నమ్మకస్తులైన క్రైస్తవులు జీవిస్తారు (మత్తయి 27:51; హెబ్రీ. 6:16-20). యేసు యాజకత్వం 24/7 (గంటలు/రోజులు) పనిచేసే చోటు ఇదే.

**పౌలు తెలియజేసిన పరిస్థితి:** మొదటి శతాబ్దమునందు సాతాను లోక రాజ్యంలో ఉన్న ప్రమాణాలను బట్టి చూస్తే ఒక సభ్యుడు అనారోగ్యకరమైన పాపాన్ని జరిగి స్తున్నాడు. సంఘంలోని ఒక సభ్యుడు తన తండ్రి భార్యను ఉంచుకొనెను, అయితే సంఘము ఉప్పొంగుచుండెను. ఇరవైఒకటవ శతాబ్దమందు సొంతగా ప్రకటించుకొన్న కొన్ని సంఘాలలో, ఒక సభ్యుడు మరొక స్వలింగ సభ్యుని పెండ్లాడకోరవచ్చును, -సభ్యులు అతిశయిస్తారు. అమ్మో! ఈ రకమైన తారుమారును గూర్చి వ్రాయబడిన ఒక పత్రిక మూలంగా పరిశుద్ధాత్మ ద్వారా మన ప్రభువైన యేసు ఎలా మాట్లాడెను? సొదొమ గొమొఱ్ఱాలో దేవుడు దేనినైతే ఖండించి నాశనం చేసాడో దానిని అమెరికాలోని పలు రాష్ట్రాలు చట్టబద్ధంచేసేసాయి. ఆ రాష్ట్రాలలో ఉన్న అత్యధిక జనాభా ఉప్పొంగుచున్నారు (ఆది. 18:20; 19:23-26). ప్రజలు సత్యాన్ని అడ్డగించినప్పుడు ఏమి జరుగుతుందని చెప్పబడినదో దానిని వారు చట్టబద్ధం చేశారు. (రోమా 1:18, 26-28).

సంఘ ఆసక్తిని పట్టుకోవడానికి ఈ సాంఘిక అంగీకారయోగ్యం కాని పాపాన్ని పౌలు చెప్పియుంటాడు. వారు తమ "పస్కా బలిపశువు" (1 కొరింథీ. 5:7)భాగమని చెప్పుకొంటున్న శరీరంలోనికి ఒక ఇష్టపూర్వక పాపిని చేర్చుకొనుటను గూర్చి అతిశయించుచుండిరి. "అతిశయించుట" అనే పదం ఒక సాహిత్యపరమైన పాత్రను పోషించునట్లు పౌలు ఎలా కొనసాగిస్తున్నాడో దయచేసి గమనించండి. పౌలు ఒక అపొస్తలునిగా వారికి అందచేసిన దేవుని వాక్యం పట్ల వారు వ్యతిరేకులైరి (1 కొరింథీ. 1:31; 4:7, 18). గతించిపోవునవైన కన్పించే వాటిని గూర్చి వారు అతిశయించుచున్నారని వారు గుర్తించునట్లు సహాయం చేయటానికి పౌలు తన పత్రికల నిర్మాణంలో "అతిశయించుట" అనే పదాన్ని వృద్ధి చేసాడు. అలంకారిక ప్రశ్నల్ని అడిగే సాహిత్య పరమైన సాధనాన్ని కూడా పౌలు ఉపయోగించాడు. వారు విశ్వాసమునందు ఉన్నారో లేదో చూచుకొనుటకై, "తమ్మును తాము పరీక్షించుకొనుట" ప్రారంభించాలని అతడు ప్రయత్నిస్తున్నాడు (2 కొరింథీ. 13:5).

వారు తమ యందు స్థిరపరచబడిన "విశ్వాసము" పై ధ్యానం ఉంచునట్లు అతడు చేసినట్లయితే, వారు ఆత్మీయతలేని వైఖరిని గ్రహించగలరు (1 కొరింథీ. 1:6). వారు "లోపలి

నుండి బయటికి" అవసరమైన సవరణలు చేసుకొనవలసిన వారైయున్నారు. క్రైస్తవులు పరిశుద్ధపరచబడుట అనేది "లోపలి నుండి బయటికి" చేసే కార్యక్రమమైయున్నది. కొరింథీ క్రైస్తవులకు పౌలేమి తెలియజేయాలని యేసు పంపాడో దానిని అభినందించటానికి దయచేసి రెండవ పాఠం "క్రీస్తునందు" చార్టును మరొక సారి పరిశీలించండి. క్రైస్తవులు నేటికీ ఇవే ఆశీర్వాదాలను ఆనందిస్తారు గనుక మనం మన "స్వభావాన్ని" సరిచేసుకోగలం మరియు మనం నీతిని జరిగించే మన సాధకాన్ని సరిచేసుకోగలం. విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడే దానిని బట్టి ఏం సరిచేయబడాల్సి వుందో ఆ సంగతిని గూర్చి మనం అపరాధ భావం లేకుండా సరిచేసుకోగలం (రోమా 5:1).

సంఘ క్రమశిక్షణలో దైవిక సూత్రాన్ని పొందుపర్చటానికి సంఘంలో సాంఘిక అంగీకారయోగ్యం కాని ఒక సభ్యుని లైంగిక జారత్వాన్ని గూర్చిన కథను పౌలు ఉపయోగించాడు. అయినను, దుర్నీతి పరులైన పాపులకు మాత్రమే క్రమశిక్షణ అవసరమని కాదు. క్రైస్తవులు స్వాస్థ్యమును పొందకుండ అడ్డుకొనే అనేక రకాల దుష్టత్వాలు ఉన్నాయి. పౌలు దూషకులను మరియు దోచుకొనువారిని విగ్రహారాధికులతోను మరియు వ్యభిచారులతోను వర్గీకరించాడు.

స్వాస్థ్యము పొందటం అనేది ఒక క్రైస్తవునికి చివరి గురియైయున్నది; అంటే, మనం దేవుని బిడ్డగా దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోవడంతో తీర్పు దినమును తప్పించు కొంటాము, లేదా మనం నిత్య నరకాగ్నిలోనికి వెళతాము. ఈ రెండు సందర్భాలలో ఇప్పుడున్న వ్యక్తే అప్పుడుంటాడు. అనారోగ్యకరమైన గుణం నుండి మరియు అనారోగ్యకరమైన వ్యక్తిత్వం నుండి దుష్టత్వంతో కూడిన ప్రవర్తన వస్తుంది. పౌలు క్రింది వాక్యాన్ని అలంకారిక ప్రశ్నతో ప్రారంభించాడని దయచేసి గమనించండి. వారు ఆలోచించాలని అతడు కోరాడు. దేవుడు తన పరిశుద్ధాత్మ చేత నివసించు చోటైన దేవున్ని ఆలయానికి ఈ క్రింది వాటిని జరిగించువారు సంబంధించిన వారవుతారా? క్రైస్తవుల కోసం యేసు జీవించిన జీవ నియమాలతో వారి జీవనశైలి పొసుగుతుందా? వారికి తెలిసిన జవాబులు ఏంటంటే, "కాదు మరియు కాదు."

> *అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపో కుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుష సంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు.* *1 కొరింథీ. 6:9, 10.*

సంఘాలలో ఉన్న తీవ్రమైన గుణ లోపం ఏమిటంటే, "క్రీస్తునందు" అనే ఆత్మీయ దృశ్యాన్ని గూర్చి వారికి తెలుసు, అయినా సరే వారు పాపం చేయడానికున్న తమ స్వేచ్ఛను గురించి అతిశయించుచుండిరి. ఇది "క్రీస్తునందు"న్న పరిశుద్ధ వాతావరణాన్ని నాశనం చేస్తుంది. వారు సులభంగా అర్థం చేసుకొనగలుగు సూత్రాన్ని పౌలు వారికిచ్చాడు. ప్రకృతి నియమం ఏమిటంటే, "పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయు"ను (1 కొరింథీ. 5:6). లేదా ఒక చిన్న కప్పులోని పెరుగు, పాల డబ్బా అంతటిలోని పాలను పెరుగుగా మార్చేస్తుంది. వారు పాపము మరియు జీవమును గూర్చి జీవమునిచ్చు ఆత్మనియమాన్ని గ్రహించునట్లు సహకరించటానికి ఇదొక సాదృశ్యమైయుండెను. పాపము, మరణముతో కలిసి జీవాన్ని పులియబెడుతుంది (రోమా 5:21; 1 కొరింథీ. 15:56; 2 పేతురు 2:19; 1 యోహాను 1:5, 6). ఒక వ్యక్తిగత క్రైస్తవునికి పులిపిండి సాదృశ్యాన్ని అన్వయించవచ్చును, అయినను పౌలు దీనిని దేవుని ప్రజల సమూహమంతటికి అన్వయించాడు. ముద్దంతా సంఘాన్ని సూచిస్తుంది.

క్రొత్తనిబంధన యందున్న జీవమునిచ్చు ఆత్మనియమము, మన అంతరంగ పురుషుడు జీవించడానికి రూపొందింపబడిన మార్గాన్ని వివరిస్తుంది (2 కొరింథీ. 3:3). అది ఇలా చెప్తుంది, "మోసపోకుడి, దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును" (1 కొరింథీ. 15:33). మనమొక వేళ రొట్టెను తయారుచేసున్నా సరే లేదా దేవుని రాజ్యంలో అన్యోన్యమైన జీవితాన్ని జీవిస్తున్నా సరే, సూత్రము ఒకటే. ఒక ఇష్టపూర్వక పాపి సంఘ సహవాసంలోకి అంగీకరించబడినప్పుడు, పులిసిన పిండి కొంచమైనను ముద్దంతటిని చెడగొట్టినట్లుగా ఆ పాపి, సంఘ శరీరాన్ని మరియు సంఘ పరిశుద్ధతను నాశనం చేస్తాడు. ఇది ఐదవ అధ్యాయంలో గల సూత్రం. దేవుడు ప్రకృతి నియమాలను మరియు జీవ నియమాలను నియమించాడు. ఇది పులిసిన పిండిని గూర్చిన సత్యం మరియు ఇది క్రైస్తవ సహవాసమును గూర్చిన సత్యం.

ఒక రాజ్యపు చట్టంవలె కాక ఈ రకమైన నియమం ఒక విభిన్నమైన పరిధికి సంబంధించినదై యుంటుంది. రాజ్యపు నియమాలను మానవుడే నియమించాడు; అయినను, లోక రాజ్యంలో చెడును ఆపటానికి దేవుడు వాటిని ఉపయోగిస్తాడు (రోమా 13:1-7). రాజ్యాల కొరకు తయారు చేయబడిన చట్టాలు, రాతి పలకలపై వ్రాయటానికి దేవుడు మోషేకిచ్చిన చివరి ఎనిమిది నియమాలకు సంబంధించిన విభాగానికి చెందుతాయి (నిర్గమ. 20:1-17; 34:4, 5). అవి వ్యక్తియొక్క చర్యలకు సంబంధించినవై యుంటాయి. జీవ నియమాలు అంతరంగ పురుషునితో వ్యవహరిస్తాయి (మత్తయి 5:21-30; 2 కొరింథీ. 3:1-6). జీవ నియమం ఈ మాటతో అర్థం చేసుకొనబడుతుంది, "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు" (1 కొరింథీ. 6:12). రైతులకు, తోటమాలులకు ఈ సూత్రం అర్థమవుతుంది. ఇది ప్రకృతి నియమం. ఒక మానవుని ఆత్మ వృద్ధిచెందు విధానాన్ని పౌలు వివరిస్తున్నాడు. ప్రకృతి నియమం మరియు జీవ నియమం రెండూ ఒకే విధమైన విభాగానికి చెందినవై యున్నాయి. అవి ఖండించవు. అవి అభివృద్ధి యొక్క కన్పించు స్థితిని వివరిస్తాయి. ఎదుగుదల యొక్క గ్రహింపును వివరిస్తాయి. క్రీస్తునందున్న జీవమునిచ్చు ఆత్మ నియమము మన అంతరంగ "స్వభావం" యొక్క ఎదుగుదలను వివరిస్తుంది.

ఆ సూత్రాలు తెలియజేయబడిన సందర్భంలో వాటిని అర్ధం చేసుకోవడం ఎలా అనేది క్రైస్తవులు నేర్చుకుంటారు. క్రీస్తు శరీర సభ్యులు వారు సభ్యులైయున్న స్థానిక సమాజంలో ఈ సూత్రాల్ని అన్వయించటానికి ధైర్యం గలవారుగా నుండనంత వరకూ ఒక సూత్రం యొక్క తెలివి ఏ విధమైన ఉద్దేశాన్ని నెరవేర్చదు. మొదటి శతాబ్దం చివరిలో యూదా తన పత్రికను సంఘాలకు తెలియజేసాడు. బయపెట్టు పరిస్థితి వృద్ధి చెందింది. కొరింథీ సంఘం ఏం చేయాలని పౌలు చెప్పాడో వాటిని చేయడంలో కొన్ని సమాజాలు విఫలం చెందాయి. దయచేసి యూదా (చిన్న) పత్రికను చదవండి. క్రమశిక్షణా సూత్రాలను అన్వయించడంలో విఫలమయిన ఫలితమే "ఆత్మను వ్యసనపడేలా చేస్తుంది." పరిశుద్ధాత్మ మూలముగా యేసు మాటలను వినటానికి విఫలమైన సంఘము తప్పకుండా యూదా తెలియజేసిన సందర్భంలో తమ్మును తాము కనుగొంటారు. నేటి క్రైస్తవ ప్రపంచంలోని యూదా తెలిపిన భక్తిహీన పరిస్థితిని గూర్చి మనం హెచ్చరించబడ్డాము:

*అయితే ప్రియులారా, అంత్యకాలమునందు తమ భక్తిహీనమైన దురాశల చొప్పున నడుచు పరిహాసకులుందురని మనప్రభువైన యేసుక్రీస్తు అపొస్తలులు పూర్వమందు మీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనుడి. అట్టివారు ప్రకృతి సంబంధులును ఆత్మలేని వారునైయుండి భేదములు కలుగజేయుచున్నారు.* *యూదా 17-19.*

వారు సంఘ సభ్యులైయుండాలని నిర్ణయించుకున్న దేవుని సంఘమందున్న సమాజాన్ని క్రమశిక్షణలో పెట్టుటకు సభ్యులే బాధ్యతను కలిగియున్నారు. ఒక వ్యక్తి యొక్క ఇష్టపూర్వక పాపం, శరీరమందలి సభ్యులందరి సహవాసాన్ని పాడు చేస్తుంది. "వెలుగునకు చీకటితో ఏమిపొత్తు?" (2 కొరింథీ. 6:14) అని పౌలు అడిగాడు. సంఘ సహవాస నియమం ఈ ప్రశ్నకు 'కుదరదు' అని జవాబు చెప్తుంది.

దుర్నీతిని గూర్చి యేసు కొరింథీ సంఘానికి ఆజ్ఞాపించటం ఇదే మొదటిసారి కాదు. సభ్యుల్ని హెచ్చరిస్తూ "జారులతో సాంగత్యము చేయవద్దని" పౌలు గతంలో ఒక పత్రికను వ్రాసాడు (1 కొరింథీ. 5:9). ఏ చర్య తీసుకోవాలో దానిని గూర్చిన అతని సూచనలు చాలా స్పష్టమైనవిగా ఉండెను. ఈ చర్య రెండు ఉద్దేశాలను నెరవేరుస్తుంది: ఒకటి ఏమిటంటే సంఘ సహవాసం నుండి తొలగించబడిన మానవుని ఆత్మను రక్షించటం. మరొకటి సంఘ సహవాస పరిశుద్ధతను కాపాడటం.

*ఏమనగా, ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసుక్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను.* *1 కొరింథీ. 5:4, 5.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఉపోద్ఘాతమందున్న చార్టు, దేవుని సంఘమందున్న క్రమశిక్షణా విలువను తెలియజేయటానికి ఎలా ఉపయోగపడుతుంది?
2. పౌలు సూచించునట్లుగా "క్రీస్తునందు"న్న మానసిక వాతావరణం పట్ల సంఘము కలిగియున్న ఆత్మీయ దృష్టిని వారు పోగొట్టుకొనియున్నారనేది స్పష్టం అని చెప్పడం ఎందుకని సరైనదిగా ఉంటుంది?
3. సంఘ సహవాసానికి సంబంధించి సంఘము అతిశయపడుచున్నది ఏమిటి?
4. 1 కొరింథీ పత్రిక ఐదవ అధ్యాయంలో పౌలు ఉపయోగించిన రెండు సాహిత్య పరమైన సాధనాలను పేర్కొనండి. ఈ సాధనాలను ఉపయోగించటాన్ని బట్టి అతడు సంపూర్తిచేయాలని ప్రయత్నిస్తున్నది ఏమిటి?
5. తన తండ్రి భార్యను ఉంచుకొన్న వ్యక్తి కథలో పౌలు పొందుపరచిన సూత్రాన్ని పేర్కొనండి.
6. ఒక క్రైస్తవునికి చివరి గురి ఏమిటి?
7. లైంగిక జారత్వము కాకుండా, చివరి గురిని క్రైస్తవుడు చేరకుండా అడ్డుపడే కొన్ని అనారోగ్యకర గుణాలను మరియు వ్యక్తిత్వాల సమస్యలను పేర్కొనండి.
8. ఏ భావంలో, ప్రకృతి నియమం మరియు జీవ నియమం ఒకే నియమ విభాగానికి చెందినవై యున్నాయి?
9. పైన చెప్పబడిన నియమ విభాగం యొక్క పని ఏమిటి?
10. మోషే ధర్మశాస్త్రము ఏ నియమ విభాగానికి చెందింది?
11. 1 కొరింథీ పత్రిక, ఐదవ అధ్యాయం మరియు యూదా పత్రిక ఎలా సంబంధించిన వైయున్నాయి?
12. సంఘ క్రమశిక్షణను గూర్చిన రెండు ఉద్దేశాలను పేర్కొనండి.